కొత్త కాంగ్రెసులో కొంతకాలంగా కొంతమంది ఆస్తి హక్కులు పనికిరావని, ఆ ఆస్తి హక్కులు అన్ని రకాల చెరువులకు దారితీస్తున్నాయని, కాబట్టి రాజ్యాంగంలోంచి ఆ హక్కును తొలగించి వేయాలని అంటూ, ఆ వాదాన్ని దాదాపు ఒక ఉద్యమంలాగా సాగిస్తున్నారు. అయితే వీరు ప్రవంద దరిద్రను, ఆఖరికి దేశ దరిద్రనుగాని గమనించే ఇట్లా అంటున్నారా అని విస్తుంది. పూర్వం వంగతి ఎట్లా ఉన్నా, కమ్యూనిజంలో అమలుపెట్టేస్తున్నట్లు చెప్పబడుతున్న సోవియెట్ రష్యాలో కొన్ని పరిమితులలో ఈ ఆస్తి హక్కులు గుర్తింపబడినాయి. ఇటువంటి దర్శితలను బాగా పరిశీలించి, మానవ నైజాన్ని అవలోకనం చేసి, ప్రవంచ రాజ్యాల అనుభవాన్ని మదించి, భారతరాజ్యాంగ నిర్మాతలు వీరుకి ఇచ్చిన ప్రాథమిక హక్కులలో ఆస్తిహక్కును గూడా పేర్కొన్నారు. భారత దేశంలో ప్రతివ్యక్తికి ఆస్తిని సంపాదించుకొనే హక్కు, అనుభవించే హక్కు, అమ్ముకునే హక్కు ఇచ్చారు అన్నారు.

కొంతమంది రాజకీయవేత్తలు ఈ రకమైన హక్కును ఒక్క భారతరాజ్యాంగమే గుర్తించిందని, ఇతర రాజ్యాలలో ఎక్కడా ఆ గుర్తింపు కనబడదని అంటున్నారు. ఈ రకమైన మాటలను గూర్చి ఏ మనాలో అర్థం కాకుండావుంది. ప్రపంచంలో ప్రతి ప్రజాస్వామ్య రాజ్యంలోని రాజ్యాంగము ఈ రకమైన హక్కు అర్థవాదంగా గాని, లేక స్పష్టంగా గాని గుర్తించే ఉంది. అందువల్ల ఈ ప్రౌఢ్ధు భారత దేశం ముఖాన్నే బాడిచిందని అనరాదు.

పైగా ఆస్తి హక్కు ఉంటే వచ్చిన నష్టం ఏమిటి? దేశంలో కొంతమంది "అహమేవ సోషలిస్టులు" బయలుదేరి ఆస్తి హక్కు పోతేగాని సోషలిజం రాదన్న భ్రమలో పడుతున్నారు. ఆ సోషలిజం ఎందుకు అని ప్రశ్నించగల హక్కును గూడా రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిఉంది. ఇంకో విషయం ఏమంటే, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను సవరించకూడదన్న తీర్పు గూడా దేశంలో ఉంది.

మామూలు జనం ఇటువంటి విషయాలను మాట్లాడితే అది ఒక విషయం; కాని రాజ్యాంగాన్ని రక్షిస్తామని ప్రజ్ఞలు పలికే రాజకీయవేత్తలు, అధికారంలో ఉన్నవారు ఈ రకమైన మాటలు మాట్లాడటం రాజ్యాంగ ధర్మం వల్లనే అవజ్ఞ చేసినట్లు కావడం కాదా? పైగా ఇది ఏదో గొప్ప విషయంగా ప్రచారం చెయ్యడమా? ఈ రకమైన భావాన్ని వంద సంవత్సరాల క్రిందటినుంచి బహువిచిత్రమైన సమాజ తత్వంగా ప్రచారం చేస్తూ వస్తున్నారు. మరి ఆ వంద సంవత్సరాల పాత భావాన్ని అభ్యుదయ భావం అని, నూతన భావం అని చెప్పడంలో అర్థం ఏమిటి?

ఆ ఆస్తి హక్కును తీసేస్తే, గ్రామాలలో రైతులకు నారి భూములు పోతాయని, కాంగ్రెసు ప్రచారం చేస్తున్నదని కొత్త కాంగ్రెసువాదులు కొందరు వారిని విమర్శిందడానికి దొరకొంటున్నారు. రైతులకు ఏమీ భయం లేదని, వారి విషయంలో జరగవలసిందంతా ఇప్పటికే జరిగిపోయిందనిగూడా కొందరు వాదిస్తున్నారు. కాని ఏమి జరిగింది? ఆస్తిని సంపాదించే హక్కు, అనుభవించే హక్కు, అమ్ముకునే హక్కు పోయిందా? రాజ్యాంగంలోని 31 (ఏ), 31 (బి) అధికరణాలలో ఏమి ఉంది? పరిమితులు విధించబడగా, ఆ పరిమితుల లోపల ఉన్న భూములను ఏ ప్రభుత్వము ముట్టుకొనగూడదని ఉంది. మరి దాని అర్థం ఏమిటి? రాజ్యాంగంలో ప్రధాన హక్కుల భాగంలోని ఆస్తి హక్కును తొలగిస్తే, అప్పుడు 31 (ఏ) లో చెప్పబడి ఉన్న ఈ వివరణ నిలుస్తుందా?

అందువల్లనే పూర్వారాలు ఆలోచించకుండా సిద్ధాంతాలు మాట్లాడి లాభంలేదు. అనలు "అహమేవ" సిద్ధాంతులు సిద్ధాంతవిజ్ఞానం ఎంతశోభాయమానంగా ఉన్నదంటే, సోషలిజమున్నూ, సమానత్వ సమాజమున్నూ ఒకేఅర్థం కలవి అన్న పద్ధతిలో మాట్లాడ్డంగా ఉంది. సరిగ్గా సిద్ధాంతం తెలిసినవారికి అది అట్లా కాదని తెలుసు. ఇది ఎందుకు చెప్పడం అంటే, అవాస్తవ సిద్ధాంతాలవల్ల దేశానికి, ఈ దేశానికి రాజ్యాంగం దిద్దిన వ్యవస్థకు రాగల ప్రమాదాన్ని గుర్తించిచెప్పడానికే బొంబాయి కొత్తకాంగ్రెసు మహాసభలలో ఇటువంటి తర్కాన్ని ఎదుర్కొనవలసివచ్చినప్పుడు దానిని ఎదుర్కొనడానికి అక్కడి నాయకులు చాలా కష్టపడవలసి వచ్చింది. ఆ సభలలో ఆ నాయకులు ఖచ్చితముగా చెప్పి ఉండవలసింది రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిఉన్న ఆస్తి హక్కును ముట్టుకొనడానికి వీలు లేదు-అని. ఆ ధైర్యంవారు చేయలేకపోయినారు. అందువల్లనే దేశం భవిష్యత్తునుగురించి ప్రజాస్వామ్యవాదులందరు రాజ్యాంగ విహితంగా ఆలోచించవలసిన అవసరం ఏర్పడుతున్నది.

నేపాల్‌కు 55 వేల టన్నుల ఉప్పు ఎగుమతి భారత్ సమ్మతి

ఖట్మండు, జనవరి 6: భారత్ 55 వేల టన్నుల ఉప్పును నేపాల్‌కు ఎగుమతిచేసే అంశంపై నిన్న ఇక్కడ ఉభయదేశాల ప్రతినిధులు సంతకం చేశారు.

ఉప్పు ఎగుమతి మూడేళ్ళపాటు జరుగుతుంది. భారత్ ప్రభుత్వ వాణిజ్యసంస్థ ప్రతినిధులకు, నేపాల్ ఉప్పు వాణిజ్య కార్పొరేషన్ ప్రతినిధులకు మధ్య గతమూడురోజులుగా సంభాషణలు జరిగినవి. రెండిలా ఈ ఒప్పందం కుదిరింది. భారత ప్రతినిధివర్గానికి డాక్టర్ కె. ఎల్. గౌబీర్, నేపాల్ ప్రతినిధివర్గానికి శ్రీ జి. డి. పథక్ నాయకత్వం వహించారు.

పోలింగ్ వేదీ నాడు 3 గంటల సెలవు

యజమానులకు ఎన్నికల ప్రధానాధికారుల సభ సూచన: లేనిచో శిక్షార్హమని ప్రకటన

బొంబాయి, జనవరి 6:

ఎన్నికల సమయంలో పోలింగ్ తేదీనాడు ప్రతి ఉద్యోగీ తన పోలింగ్ హక్కును వినియోగించుకోడానికి వీలుగా ప్రతి యజమానీ కూడా తన ఉద్యోగులకు కనీసం మూడు గంటల సేపు సెలవు ఇవ్వాలని ఇక్కడి జరిగిన ఎన్నికల ప్రధానాధికారుల సమావేశం నిన్న సూచించింది.

ఉద్యోగి మూడు గంటలసేపు పనిచేకుండా వుండేటందుకు అనుమతించడంలో యజమాని విఫలమయినట్లయితే ఆ యజమాని చట్టరీత్యా శిక్షార్హుడవుతాడు. ఆ విధంగానే మూడు గంటల సెలవుపొంది, బుద్ధిపూర్వకంగా పోలింగ్ హక్కు వినియోగించుకోని ఉద్యోగికూడా శిక్షార్హుడవుతాడు.

ఒక నియోజకవర్గంలో వెలకొల్పబడిన పోలింగ్ కేంద్రాల జాబితాను ఖరారుచేసేముందు, ఆ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన అభ్యర్థులు, వివిధ రాజకీయ పక్షాలవారు చేసే సూచనలను కూడా జిల్లా ఎన్నికల అధికారి పరిగణనలోకి తీసుకోవాలని సమావేశం సూచించింది.

ఒక వ్యక్తిని రెండింటికంటే ఎక్కువ నియోజకవర్గాలలో పోటీ చేయడానికి అనుమతించరాదని సమావేశం ప్రతిపాదించింది.

1951 ప్రజాప్రాతినిధ్యం చట్టంలో 100 సెక్షన్‌లో ఎన్నికల ఉల్లంఘనల విషయమై పేర్కొనబడిన కారణాలను కూడా మార్చాలని సమావేశం భావించింది.

ఒకవర్గం లేదా ము ఁ, లేదా కులంగాని మరో వర్గానికి, లేదా ము ఁ ఱకు, లేదా లాకువికి చెందిన వారిపై పెద్దఎత్తున ఒత్తిడి తెచ్చినట్లు లేదా భయపెట్టినట్లు హేతుకోర్పు భావించినట్లయితే, ఆ నిరాటంకవర్గంలో స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరుగలేదని కారణమవుతుంది, ఎన్నికయిన అభ్యర్థి ఎన్నికకెల్లనేరదని కొరువరు తీర్పు యివ్వాలని ఒకప్రతిపాదనవచ్చింది. ఈ ప్రతిపాదనను అమోదించినట్లయితే దేశంలో పెద్దఎత్తున జరుగుతున్న ఒత్తిడులు రుశిపీడుల పద్ధతులను నివారించడానికి చాలావరకు వీలవుతుందని అనుకొంటున్నారు. ఒత్తిడులు రుశిపీడనలను గురించి తరచూ ఫిర్యాదులు వస్తూవున్నాయి. వీటినివారణ మూలంగా ఎన్నికలు స్వేచ్ఛగా నిర్మలంగాజరిగేటట్లు చేయవచ్చును.

కేంద్రపాలిత ప్రాంతాలలో జిల్లా ఎన్నికల అధికారులు నియామకానికి చట్టాన్ని సవరించాల్సిందిగా సిఫారసు చేయాలని సమావేశం నిర్ణయించింది.

వోటర్లను పోలింగ్ కేంద్రాలకు అక్కడ నుండి ఇండ్లకు చేరవేయడంకన్నా శక్తులను విడిచి పెంచే సమస్యపై సమావేశంలో సుదీర్ఘమైన చర్చ జరిగింది. పార్లమెంటులో ఈ సమస్య పలుసార్లు ప్రస్తావనకు వచ్చింది. దీనిమీద వోటర్లకు రవాణా సౌకర్యాలను కలుగజేయడం అవివేకితనం కాదని ఆలోచించకుండా ఆ పద్ధతిని విచారణకు అత్యవసరంగా చేయాలని ఎన్నికల సంఘం ప్రతిపాదించింది.

శిక్షను పెంచటానికి కూడా ఒక ప్రతిపాదన చేయబడింది.

పోలింగ్ స్టేషనుకు పోలింగ్ కేంద్రంచుట్టుపట్ల ఎన్నికల అధికారులు ఇతర అధికారులు అనుమతిలేకుండా ఏ శకటమూ కూడా పోలింగ్‌పూర్తి అయేవరకు తిరగనివ్వకుండా చేయాలనిసూచన వచ్చింది. బొంబాయివంటి మహానగరాలలో ఇది ఆచరణ సాధ్యంకాదని కొన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులు అభిప్రాయం తెలిపారు. దాని మీదట ఈ అంశంపై పునఃపరిశీలన జరపాలని నిర్ణయించారు.

పోలింగ్ కేంద్రం చుట్టుపట్ల అనేక మంది వ్యక్తులతో వెడుతున్న శకటాలను పోలీసు అధికారులు ఆపి శకటంలోవున్నవారు పోలింగ్ కేంద్రానికి వెడుతున్నారో లేదో ఆ శకటానికి అధికారుల అనుమతి వుందోలేదో తెలుసుకోవాలని మరో ప్రతిపాదన వచ్చింది. శకటం అనుమతి లేకుండా పోలింగ్ కేంద్రానికి వోటర్లను తీసుకొని వెడుతున్నట్లు ఋజువయితే కార్యకర్తలు ఆ శకటం జప్తుకు ఆదేశించవచ్చునని ఆ ప్రతిపాదనలో పేర్కొన్నారు.

భవనాలగోడలపైన, వీధులలోను ఫ్లెక్సులు మొదలైన చట్ట నిరాదాలు వ్రాయడాన్ని పోస్టర్లను అతికించడాన్ని అట్టలను కట్టడాన్ని నిషేధించాలన్న సమస్యపై కూడా చర్చజరిగింది. యిలా గోడలను నీరుగను ఇరాబు చేయడాన్ని శిక్షార్హమైన నేరంగా చేయాలని పేర్కొన్నారు.

ప్రభుత్వం స్థానిక సంస్థలు ఏర్పాటుచేసే ప్రదేశాలలో మాత్రమే అభ్యర్థులు తమ ఎన్నికల వివరాలను ప్రచురించాలని పోస్టర్లను వేసుకోవాలని సూచించడం జరిగింది.

(8వ కాలం తరువాయి)

సమర్పించేయవచ్చునన్నారు.

భూక సంబంధ గరిష్ఠ పరిమితిని సమర్థవంతంగా విధించడం మిగులు భూములను భూమిలేనివారికి క్రమబద్ధంగా పంచడం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ భూములను ఇవ్వడం, మొదలైన పనులకు అత్యధిక ప్రాధాన్యాన్ని ఇవ్వాలని దీనితోడుల హక్కుల రికార్డును పూర్తిగా నవరించాలని భూమివివాదాల పరిష్కారానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సబబు యిస్తూ కపు రేట్లను అరులు జరపాలని ఆయన చెప్పారు.

పండలి సభ్యుడయిన శ్రీ అన్నాదురై గత ఏడాది ఫిబ్రవరిలో మృతిచెందడం పట్ల సంతాపానికి ఎంతో విచారం కల్గించే విషయమని ఆయన చెప్పారు.

చంద్రునిపై దూళి

(8వ పేజీ తరువాయి)

లని తెల్పగలరు.

వీరు శిలలోనియోనేయిం, థియారియం, ఖనిజాలు కలసిన రసాయన మిశ్రితాన్ని పరిశోధించి పై విధంగా చెప్పారు.

చంద్రుని మీద మరి అనేక కత్తి ఖనిజాలు బయటపడినవి. వీటిని గురించి కూడా మరో సభలో ప్రస్తావించారు. చంద్రమండలంనుంచి తెచ్చిన నమూనాలను శాస్త్రజ్ఞులుగల 142 బృందాలకు పరిశోధన నిమిత్తం పంపారు. ఇవి అమెరికా సహా మొత్తం తొమ్మిది దేశాలకు పంపబడినవి. నమూనాలపై శాస్త్రజ్ఞులు మూడు నెలపాటు పరిశోధనలు జరిపి ఈ సమాచారాలకు నివేదికలు పంపారు.

ఈ నివేదికలో పేర్కొన్న విషయాలను బట్టి చంద్రుని మీద ప్రాణకోటిగాని నీరుగాని లేవని, బహుశా ఎన్నడూ లేవని తెలుస్తున్నది.

మార్కాపురం, జనవరి 6: మార్కాపురం వ్యవసాయ మార్కెట్ సంఘం ఎన్నికలు శ్రీ వి. పిచిరెడ్డి అధ్యక్షతన జరిగాయి. శ్రీ వెంకటరామిరెడ్డి అధ్యక్షునిగాను శ్రీ మూర్తి వెంకటేశ్వర్లును ఉపాధ్యక్షునిగాను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

చలనచిత్ర కళాకారుల సాంస్కృతిక కార్యక్రమం

రాష్ట్ర సంక్షేమ నిధి సహాయార్థం మార్చి 8న హైదరాబాద్‌లో నిర్వహణకు సంకల్పం

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 6: సంక్షేమ కార్యక్రమాలకు నిధులను సేకరించేందుకుగాను చలనచిత్రకళాకారులతో ఒక సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి తలపెట్టింది.

ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి గౌరవ కార్యదర్శి శ్రీ థాకూర్ వి. హరిప్రసాద్ ఈ సందర్భంగా శ్రీ దిలీప్‌కుమార్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు. శ్రీ థాకూర్ వి. హరిప్రసాద్ విద్యాసంస్థ శ్రీ పి. వి. నరసింహారావు, సమాచారశాఖ మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు తో ఈ కార్యక్రమం వివరాలను గురించి శ్రీ దిలీప్ కుమార్‌తో చర్చించేందుకు ఇటీవలనే వెళ్ళారు.

ఈ కార్యక్రమాన్ని ఖరారు చేసేందుకు శ్రీ దిలీప్‌కుమార్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆయన ఈసందర్భంగా హైదరాబాద్ వచ్చి సంస్థాపనమంత్రి శ్రీరామప్రభోగాంధర్‌రెడ్డి గృహంలో చర్చలు జరిపారు. శ్రీయుతులు థాకూర్ వి. హరిప్రసాద్, ఆర్థిక మంత్రి కె. విజయభాస్కర్‌రెడ్డి, రెవిన్యూ మంత్రి తిన్నారెడ్డి, విద్యామంత్రి వి.వి.కె. నరసింహారావు, ఆరోగ్య మంత్రి మహమ్మద్ ఇబ్రాహీంఅలీఅన్సారీ, హోం మంత్రి జలగంవెంగళరావు, సమాచారశాఖ మంత్రి ఎ. వాసుదేవరావు, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి ఆర్. నారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి గౌరవ కోశాధికారి పి. సీతారామరావు పాల్గొన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ కార్యక్రమం నిర్వహణకు సంపూర్ణ సహకారం చేశారు. మార్చి 8వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. బొంబాయి నుండి ప్రముఖ చలనచిత్ర కళాకారులను అందరినీ తీసుకువచ్చేందుకు ప్రత్యేక టి. వి. ఎస్. విమానాన్ని ఏర్పాటు చేయడాన్ని ప్రయత్నాలు జరుగుతున్నవి.

ప్రముఖ మేధావులుకూడా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఒక విశేషం. ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ నౌషాద్‌అలీ, ఇతర ప్రముఖ సంగీత దర్శకులు కూడా పాల్గొంటారు.

శ్రీ దిలీప్‌కుమార్ హైదరాబాద్‌లో వున్నప్పుడు శ్రీ థాకూర్ వి. హరిప్రసాద్‌తోకలసి లాల్‌బహదూర్ స్టేడియం సందర్శించి అక్కడ చేయవలసిన ఏర్పాట్లను గురించి చర్చించారు. వేదిక నిర్మాణానికి ప్రముఖ కళాదర్శకుని ఆయన బొంబాయి నుంచి పంపుతారు. లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రత్యేక దీపాలంకరణకు కూడా బొంబాయి నుంచి నిపుణులు వస్తారు.

ముఖ్యమంత్రితో చర్చల సందర్భంలో, హైదరాబాద్ అన్ని సౌకర్యాలుగల నగరం కనుక ఆధునిక సౌకర్యాలతోకూడి కనీసం 10 స్టోర్లలో ఒక పెద్ద ఫిలిం స్టూడియో నిర్మించే ఉద్దేశ్యంలో ఫిలిం కార్పొరేషన్ స్థాపించే విషయం కూడా ప్రస్తావనకు వచ్చింది.

అది విజయవంతమైన సంస్థగా రూపొందేందుకుసీలుగా చలనచిత్రపరిశ్రమలోని నిపుణుల సందర్శన చేర్చవలసిందిగా శ్రీ దిలీప్ కుమార్ సూచించారు.

ఆస్తి పన్నుపై ఏకగ్రీవ నిర్ణయం

మున్సిపల్ ఆదాయం తగ్గగలదనికార్యదర్శి వివరణ

విజయవాడ, జనవరి 6: నిన్న ఇక్కడ జరిగిన పురపాలక సంఘ సాధారణ సమావేశంలో ఆస్తి పన్నుకు సంబంధించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. చైర్మన్ డాక్టర్ జి. పూర్ణచంద్రరావు అధ్యక్ష స్థానంనుండి ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ తీర్మానాలు శాసనసభ ప్రజలందరికి ప్రకటించబడిన ఒక నెలరోజుల గడువులో ఈ ప్రతిపాదనలకు ప్రజలెవరైనా అభ్యంతరాలు తెలియచేయవచ్చు. ఆ అభ్యంతరాలనుకూడా పరిశీలించి పురపాలక సంఘం తమ తుది నిర్ణయాన్ని రూపొందించవలసి వుంది.

అయితే ఈ ప్రతిపాదనల ప్రతిపాదికమీద ఆస్తి విలువ నిర్ణయం చేయబడ్డ కొన్ని ఇళ్ల మీద పన్ను అంచనా వేస్తే ప్రస్తుత పన్నులకన్నా చాలా తక్కువగా వుండేట్లు మున్సిపల్ కార్యదర్శి శ్రీ ప్రేమ్‌చంద్ కొన్ని దృష్టాంతాలు సభవారికి వివరించారు.

ఈ అంచనాలు నిజమైతే పురపాలక సంఘ ఆదాయం చాలా తగ్గిపోతుందని, పన్నులు తగ్గించటం ఒక్కటే పురపాలక సంఘ సభ్యుల బాధ్యతకాదని సక్రమమైన పన్నుల రాబడి సాధిస్తూ పట్టణ అభివృద్ధి సాధించవలసిన బాధ్యత సభ్యులపై కలదని హెచ్చరిస్తూ శ్రీ చలసాని వెంకటరత్నం కొన్ని ప్రత్యామ్నాయ సూచనలు చేశారు.

అయితే అభ్యంతరాలు పరిశీలించటానికి నెలరోజులు గడువు వుంది కాబట్టి ఆలోపుగా ఇప్పుడు చేర్చిన ప్రతిపాదనల ప్రకారం ఆదాయం ఎంత తగ్గుతుందో అంచనావేసుకోవచ్చునని ఆదాయం తగ్గిపోతుందని బుజువైతే అప్పుడు పన్నులు పెంచుకోవచ్చునని పలువురు సభ్యులు సూచించటంతో చైర్మన్ ప్రతిపాదనలు ఏకగ్రీవఆమోదం పొందాయి.

ఈ ప్రతిపాదనల ప్రకారం భూమి ఆస్తి విలువ 1 నుండి 10 వేల రూపాయల వరకు ప్రతి 100 రూ పై య, ఒక కి. 10 పైసలు, 10 వేలనుండి 25 వేలవరకు నూటికి 12 పైసలు, 25 వేలనుండి 50 వేలకు 15 పైసలు, 50 వేలనుండి 1 లక్షకు 16 పైసలు, లక్షకు పైగా, విలువగల ఆస్తిపై నూటికి 17 పైసల పన్ను విధించబడుతుంది. అలాగే భవనం విలువ పైన 1 నుండి 10 వేల రూపాయలవరకు నూటికి 10 పైసలు, 10 వేల నుండి 25 వేలకు నూటికి 20 పైసలు, 25 వేలనుండి 50 వేలకు 25 పైసలు, 50 వేలనుండి 1 లక్షకు 35 పైసలు, 1 లక్షకు పైగా విలువచేసే భవనాలకు 50 పైసలు పన్ను విధించబడుతుంది.

ఈపన్నులో భాగంగా సాధారణ పన్ను, నీటిపన్ను, డ్రయినేజి పన్ను, లైటింగ్, స్కావెంజింగ్, విద్య పన్నులు విడివిడిగా కూడా నిర్ణయించారు.

వ్యవసాయానికి ఉపయోగించకుండా ఇంటి యజమానులు వినియోగించుకోకుండా వున్న భూమి, గృహ ఆవరణకు సంబంధంలేని భూమి కూడా పన్ను నిర్ణయించారు.

వివిధ రకాల భవన నిర్మాణాల విలువ అంచనాలకు చట్టంలో నిర్ణయించిన రీతిగా గోడల ఖరీదు, కప్పు ఖరీదు మొదలైన రేట్లు ఆమోదించారు.

అయితే నీటి సరఫరా కాని, డ్రయినేజి సౌకర్యంగాని ఇంకా అభివృద్ధి కాని ప్రాంతాలలో వాటిపై కూడా పన్నును వసూలుచేయటం ఎంతవరకు న్యాయమని కొందరు సభ్యులు సూచించారు.

ఆ విషయం తరువాత పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక చేయాలని నిర్ణయించుకున్నారు.

ప్రారంభంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఎదురీ అయినట్లు ఉత్పత్తులు పనివారుగా సంవత్సర మధ్యలో ఇలా అనుకోకుండా బదలాయింపు చేయటం భావ్యంకాదని చాలామంది సభ్యులు తమ అభిప్రాయాలను ప్రకటించారు. ఈ బదిలీ వెంటనే నిలుపుదల చేయటానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంలో సభ్యులందరి అనుమతితో ఈ సమావేశంలోనే ఒక తీర్మానం చేయాలని సూచించారు. కాని ఈ సమావేశంలో చర్చ అయినాకాల జాబితాలో అంశంలేదు కాబట్టి చర్చ సమావేశంలో ఆ విషయం చర్చించవచ్చునని చైర్మన్ సూచించారు.

బంగ్లా కాంగ్రెస్ తిరస్కృతి

కలకత్తా, జనవరి 6: బెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వం 'అనారికము, అటవికము' అయినదని ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ అన్న మాటలను ఉపసంహరించుకోరని బంగ్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్ ధారా విన్న ఇక్కడ స్పష్టం చేశారు.

కాని రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభాన్ని నివారించడానికి జరిగే ఐక్య సంఘటన సమావేశానికి తమపార్టీ వారు కులు, బేరరులుపై హాజరుకావడానికి సిద్ధమేనని ఆయన తెలిపారు.

బంగ్లా కాంగ్రెసు సెక్రటేరియట్ సమావేశానంతరం శ్రీ ధారా పత్రికలవారితో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

ఐక్య సంఘటన ప్రభుత్వం పై ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ చేసిన విమర్శలను ఉపసంహరించుకోవాలని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. ఈ విధంగా చేసినప్పుడే ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభం నివారణకు ఫలప్రదమైన సంభాషణలు ప్రారంభించడం సాధ్యపడగలదని మార్క్సిస్టు పార్టీ తెలపరించింది.

రాష్ట్రంలో అరాచకత్వాన్ని నిరోధించడానికి సత్యాగ్రహంలో రెండవ దశ కార్యక్రమాన్ని తమ పార్టీ ప్రారంభించనున్నదని శ్రీ సుశీల్‌ధార ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో రాజకీయ శిక్షణశిబిరాలు ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభింపగలమని తెలిపారు.

వచ్చే ఫిబ్రవరి నాటికి "శాంతిసేన"లో మూడు లక్షల మంది సభ్యులను చేర్చుకోగలమని ఆయన పేర్కొన్నారు.

బొంబాయిలో కొత్త యువజన కాంగ్రెస్

బొంబాయి, జనవరి 6: బొంబాయి ప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రధానవారం కార్యాలయం మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ భవనమైన తిలక్‌నివాస్‌లో నిన్నటి నుంచి పనిచేయడం ప్రారంభించింది.

కొత్త యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ విఠల్‌సాపరత్ ఈ విషయాన్ని ప్రకటించారు.

మురుగు పాయలాలు శుద్ధపరచటానికి పన్ను, విద్యాపన్ను విడివిడిగా నిర్ణయించారు.

ఇంటిస్థలం అడ్డెపైన, ఇంటి అడ్డెమీద కూడా ఒకే విధంగా విధించిన పన్ను ఈ ప్రతిపాదనల ప్రకారం 1 నుండి 1 వెయ్యి రూపాయల అద్దెకు 23.11,32 శాతం. 1 వెయ్యినుండి 2 వేలకు 23—35 శాతం, 12 వేలనుండి 3 వేలకు 23—36 శాతం, 3 వేలనుండి 10 వేలకు 24 శాతం, 10 వేలనుండి 20 వేలకు 25 శాతం, అంతకు మించితే 26 శాతం విధించారు.

ఈపన్నులో కూడా సాధారణపన్ను, నీటి పన్ను—డ్రయినేజిపన్ను, లైటింగ్, స్కావెంజింగ్, విద్య పన్నులు విడివిడిగా కూడా నిర్ణయించారు.

వ్యవసాయానికి ఉపయోగించకుండా ఇంటి యజమానులు వినియోగించుకోకుండా వున్న భూమి, గృహ ఆవరణకు సంబంధంలేని భూమి కూడా పన్ను నిర్ణయించారు.

వివిధ రకాల భవన నిర్మాణాల విలువ అంచనాలకు చట్టంలో నిర్ణయించిన రీతిగా గోడల ఖరీదు, కప్పు ఖరీదు మొదలైన రేట్లు ఆమోదించారు.

అయితే నీటి సరఫరా కాని, డ్రయినేజి సౌకర్యంగాని ఇంకా అభివృద్ధి కాని ప్రాంతాలలో వాటిపై కూడా పన్నును వసూలుచేయటం ఎంతవరకు న్యాయమని కొందరు సభ్యులు సూచించారు.

ఆ విషయం తరువాత పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక చేయాలని నిర్ణయించుకున్నారు.

ప్రారంభంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఎదురీ అయినట్లు ఉత్పత్తులు పనివారుగా సంవత్సర మధ్యలో ఇలా అనుకోకుండా బదలాయింపు చేయటం భావ్యంకాదని చాలామంది సభ్యులు తమ అభిప్రాయాలను ప్రకటించారు. ఈ బదిలీ వెంటనే నిలుపుదల చేయటానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంలో సభ్యులందరి అనుమతితో ఈ సమావేశంలోనే ఒక తీర్మానం చేయాలని సూచించారు. కాని ఈ సమావేశంలో చర్చ అయినాకాల జాబితాలో అంశంలేదు కాబట్టి చర్చ సమావేశంలో ఆ విషయం చర్చించవచ్చునని చైర్మన్ సూచించారు.

దినఫలం

సూతన వ్యవహారాలకు: జనవరి 7 బుధవారం తిథి పంచమి రాత్రి 9—44 గంటలవరకు నక్షత్రం పంచమి. తరువాత షష్ఠి. ఉదయం గం.6.44 వరకు నక్షత్రం పంచమి. తరువాత షష్ఠి. (ప్రయాణాలకు: జనవరి 7 బుధవారం తిథి పంచమి రాత్రి. ఉదయం గం.9.44 వరకు నక్షత్రం పంచమి. (వృద్ధియోగం పంచమి) తరువాత పంచమి కాదు ((శివవృద్ధియోగం పంచమి) 8 గురువారం తిథి పంచమి రాత్రి. ఉదయం గం.6.44 వరకు నక్షత్రం పంచమి (అర్థసిద్ధియోగం పంచమి) తరువాత సామ్యం (సామ్యయోగం పంచమి) (వర్జ్యం, దుర్ముహూర్తమును గమనించుకొని.

జన్మదినఫలం: జనవరి 7 ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో పరిశ్రమకారులు (పెత్తనాలు) పాకరంగా ఉంటాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో విరోధాలు ఏర్పడతాయి. ప్రయాణాలు కొంతమేర శ్రమపెడతాయి. ఉద్యోగంలో మీకు మంచి పదవులు ఉపయోగిస్తే గమనార్హులవుతారు. సామాన్యంతో కూడిన వ్యవహారాలు మెరుగుపడతాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

7-1-1970 బుధవారం

శకం. 1891 పుష్య మాసం 17

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. బంధుమిత్రులను కలుస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. భరణి నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

వృషభం

కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు పనులు వ్యయతో మిశ్రమాన్ని వృత్తిరేకిస్తారు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ఆరోగ్యం బాగా ఉండదు. ఆందోళన కలుగుతుంది. మృగశిర నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వృత్తి వ్

కాంగ్రెస్ సంస్థాగత కార్యకలాపాలు తీవ్రతరం చేయడానికి చర్యలు

కొత్త కాంగ్రెస్ సభకు హాజరైన ప్రతినిధుల జాబితా

సభ్యుల చేర్పు, ఎన్నికల విధి సేకరణకు నాయకుల నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 6:

రానున్న సంవత్సరాలలో కాంగ్రెస్‌సంస్థ కార్యకలాపాలను తీవ్రతరం చేయడానికి పార్టీ నాయకులు మూడు ప్రధానమైన చర్యలు గైకొనినున్నారు. రెండు రోజులపాటు జరిగిన ప్రదేశ్, జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశంలో ఈ నిర్ణయాలు జరిగాయి.

ఈ సమావేశం నిన్న ముగిసింది. నాయకులు నిర్ణయించిన మూడు చర్యలు యావదేశ వ్యాప్తంగా సభ్యులను చేర్పించడానికి తీవ్రస్థాయి, ప్రజలనుంచి విరాళాలు సేకరించి ఎన్నికల నిధి సమీకరణలు, ఒక రాజకీయ వార పత్రిక నిర్వహణ, కాంగ్రెస్ చరిత్రలో తొలి అధికార పత్రిక కాగల ఈ వారపత్రిక ఇంగ్లీషు హిందీ భాషలలో ప్రచురింపబడుతుంది.

సభ్యులను చేర్పించే ఉద్యమంవెంటనే ప్రారంభమవుతుందని పీ సీ నెలాఖరువరకు లుంటి కొనసాగుతుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాది అలీ చెప్పారు. ఈ కాలంలో ప్రతినెల 20, 30 తేదీల మధ్య సభ్యులను చేర్చుకునే కృషి జరుగుతుంది.

దొంగ సభ్యత్వాలు నివారించేందుకు జాగ్రత్త వహించాలని ఈ అంశం పై చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు గట్టిగా చెప్పారు.

ఈ సమావేశానికి శ్రీ నిజలింగప్పలధ్యక్షత వహించారు. శ్రీ మొరార్జీదేశాయ్ శ్రీ కామరాజ, శ్రీ ఎస్. నంజీవరెడ్డి ప్రభృతులు కూడా హాజరైనారు.

పార్టీ కేంద్ర నాయకులు, పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ కాంగ్రెసేతరులు, ప్రజలతో సంబంధాలు నెలకొల్పుకునేందుకు ఉద్దేశించిన తీవ్ర కార్యక్రమం అమలుపరిచే నిమిత్తం యిప్పుడు తమ దృష్టిని తమ తమ రాష్ట్రాల పైనుకు మళ్లించాలన్నది వారంతా ముఖ్య నిర్ణయం.

అందుకు తగిన విధంగా ఈ నెలనుంచి, పార్లమెంట్ బడ్జెట్ సమావేశం ప్రారంభమయ్యేవరకు మధ్య కాలంలోకొందరు కేంద్ర నాయకుల వద్ద నా కార్యక్రమాలు రూపొందించవలసి వుంటుంది.

దానితోపాటు ఆంధ్ర, తూర్పు ప్రాంతాలలో కాంగ్రెస్ కార్యకర్తల సదస్సుల నిమిత్తం పథకాలు రూపొందించబడుతున్నాయి. తూర్పు ప్రాంతపు సదస్సు ఈ నెలాఖరున బీహార్‌లోని రామ్‌ఘర్‌లో జరుగుతుంది. ఆంధ్ర సదస్సు ఫిబ్రవరి నెలారంభంలో జరుగుతుంది.

ఎన్నికల నిధిసేకర గురించి శ్రీ సాదిక్ అలీ విలేకరులతో మాట్లాడుతూ, ఒక రూపాయి, పది రూపాయలు, బహుశా వంద రూపాయల విలువ గల కూపన్లను పార్టీలోని విభాగాలకు కేంద్ర కార్యాలయం జారీ చేస్తుందని తెలియజేశారు.

ఈ కూపన్ల ద్వారా సేకరించిన నిధులలో నాలుగింట మూడు వంతులు రాష్ట్ర స్థాయిలోనే వుండి పోగలవని, మిగతా భాగం ఏ. ఐ. సీ. సీ. కి కేటాయించబడగలదని ఆయన తెలిపారు

కేంద్ర నాయకుల కొత్త పర్యటన కార్యక్రమం క్రింద మొదట శ్రీ మొరార్జీదేశాయ్ జనవరి 21, 22 తేదీలలో ఉత్తరప్రదేశ్‌లో పర్యటించగలరని ఆయన చెప్పారు.

పార్టీ యువజన విద్యార్థి, మహిళా విభాగాలను చైతన్యవంతం చేయడానికి సంబంధించిన పెక్కు చర్యలను కూడా సమావేశం పరిశీలించింది. మహిళా విభాగాన్ని చైతన్యవంతం చేయడానికి శ్రీమతి శారదాముఖర్జీ తయారు చేసిన పత్రాన్ని సమావేశం పరిశీలించింది.

యువజన విభాగం కార్యకలాపాలను గురించి శ్రీ విశ్వేశ్వరాచారి వివరించారు విద్యార్థులలో కక్షి నిమిత్తం ఒక విశ్వవిద్యాలయ కేంద్ర సంస్థ వుండాలని తీర్మానించడం జరిగింది. దాని వివరాలు రూపొందించవలసి వున్నది.

పరిధనా విభాగం

పార్టీ పార్లమెంటరీ విభాగం, సంస్థ విభాగాలకు సంయుక్తంగా ఒక పరిశోధనా విభాగాన్ని నెలకొల్పవలసిందని కూడా సమావేశం నిర్ణయించింది.

---:o:---

శాస్త్రీయ పరిశోధనపై పరిశీలక బృందం సిఫార్సులు

న్యూఢిల్లీ, జనవరి 6 : పారిశ్రామిక, శాస్త్రీయ పరిశోధనకు దానిని పరిశ్రమలకు సర్దుబాటుజేయడానికి మధ్యగల అంతరాన్ని తొలగించాలని పరిశీలనా సంస్కరణల సంఘానికి చెందిన పరిశీలక బృందం సిఫార్సు చేసింది.

ఈ పరిశీలక బృందం నివేదిక నిన్న పరిశీలనా సంస్కరణల సంఘానికి సమర్పించబడింది. మేధావులకు శాస్త్రజ్ఞానికి అభివృద్ధి అవకాశాలు కల్పించిపోరాదని, ఒక శాస్త్రజ్ఞుని చైతన్యవంతునిబట్టి ఆయనకు వేతనం నిర్ణయించాలని ఈ పరిశీలక బృందం సూచించింది.

శ్రీ డి. కె. కుంతి నాయకత్వానగల ఈ పరిశీలక బృందం పెద్ద శాస్త్రీయ, సాంకేతిక సంస్థల (అమశక్తి సంస్థలవో) నిర్వహణ మెరుగుదలకు కొన్ని సిఫార్సులు చేసింది.

తుమ్మలపల్లి జగన్నాథం మృతి

విజయవాడ, జనవరి 6 : ప్రముఖ న్యాయవాది, రాజకీయవాది, శ్రీ తుమ్మలపల్లి జగన్నాథం వంతులు నేటిరాత్రి 9-30 గంటలకుయిక్కడమరణించారు ఆయన వయస్సు 82 సంవత్సరాలు

ఆయనకు భార్య, ఒక కుమార్తె, మనుమడు ఉన్నారు. ఆయన స్వాతంత్ర్య పోరాట కాలంలో కాంగ్రెస్‌లో పనిచేశారు. విదేశీ వస్త్రబహిష్కరణోద్యమంలో ప్రముఖపాత్ర వహించారు.

కొంతకాలంపాటు ఆయన విజయవాడ మున్సిపల్ కౌన్సిలర్‌గా వున్నారు. శ్రీమతి తుమ్మలపల్లి అన్నపూర్ణమ్మ హాస్టల్‌కి ఆయన అధ్యక్షుడు. న్యాయవాదుల సంఘాధ్యక్షుడుగా కూడా కొంతకాలం వున్నారు.

నిరుద్యోగ నివారణకు గ్రామీణ పారిశ్రామిక వాడలు

గన్నవరం వద్ద శాశ్వత వాడకు శంకుస్థాపనచేస్తూ డా. కె. ఎల్. రావు స్పష్టీకరణ

ఆంధ్రప్రతినిధి

గన్నవరం, జనవరి 6 : గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు అభివృద్ధి పొందితేతప్ప దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదని కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు యిక్కడ స్పష్టం చేశారు.

అందుకనే గాంధీజీ ప్రతిగ్రామంలో ఒక కుటీరపరిశ్రమ స్థాపించమని ప్రజలకు ఉద్బోధించారని ఆయన జ్ఞాపకం చేశారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో పారిశ్రామిక అభివృద్ధి బాగా జరిగినా ఆ పరిశ్రమలన్నీ పెద్ద పెద్ద పట్టణాలలో స్థాపించబడిన కారణంగా ఆ పారిశ్రామిక సంపదంతా పట్టణాలలోనే కేంద్రీకృతమయిం దన్నారు.

వ్యవసాయరంగంలో యిప్పుడు ట్రాక్టర్ల ప్రవేశించిన కారణంగా వ్యవసాయ వృత్తిపరులు అధారపడే ప్రజలసంఖ్య తగ్గిపోక తప్పదని అందువల్ల విద్యావంతులైన నిరుద్యోగులతో పాటు వ్యవసాయరంగంలో నిరుద్యోగులను కూడా పారిశ్రామిక రంగానికి తరలించాల్సిన అవసరం వుందని ఆయన వివరించారు.

వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో కూడా అభివృద్ధి సాధించిన పంజాబు రాష్ట్రం చిన్న చిన్న పరిశ్రమలద్వారానే సదరు పెంచుకో కలిగిందని ఒక్క లూధియానా లోనే 600 చిన్నపరిశ్రమలు వృద్ధి పొందుతున్నాయన్నారు.

ప్రాంతీయాభివృద్ధి మండలి, గన్నవరం ఆధ్వర్యాన యిక్కడ స్థాపించిన పారిశ్రామిక వాడకు డా. కె.ఎల్.రావు ఈ ఉదయం శంకుస్థాపన చేశారు.

ప్రభుత్వ సహాయంమీద ఆధారపడకుండా యీ ప్రాంతపు ప్రముఖులు కొందరు యీ పారిశ్రామికవాడను స్థాపించుకోటం ఎంతైనా ప్రశంసనీయమని, కాని ఒకటి స్థాపించినంత మాత్రాన చాలదని, వాటి అభివృద్ధికి అవసరమైన సహాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సాధించాలని సూచించారు.

ఇక్కడ ఒక రైల్వే సైడింగ్ అవసరమని, కొందరు అభిప్రాయపడ్డారని, వెంటనే రైల్వే బోర్డు సభ్యునికి ఆ విషయం తెలియజేయబడిందన్నారు. విజయవాడలో ఆటోనగరి ఏర్పడ్డా ఒక టూల్‌రూమ్ (పరికరాల కర్మాగారం) ఏ రంతవరకు ఏర్పడకపోటం ఏవార కరం అన్నారు.

ఆంధ్రదేశంలో పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి ఢిల్లీలో ఒక 'లయజాన్' అధికారి వుండటం ఎంతైనా అవసరం అని సూచించారు.

ఈ పారిశ్రామికవాడకు 70 యకరాల స్థలం కేటాయింపబడ ప్రస్తుతం 7 యకరాలు స్వాధీనం చేసుకొని, 15 మంది పారిశ్రామికవేత్తలు, 12 పరిశ్రమలను నెలకొల్పుతున్నారు. 50 లక్షల రూపాయలు పెట్టబడితో ప్రారంభింపబడుతున్న యీ పరిశ్రమలో ఒక సంవత్సరంన్నర కాలంలో సుమారు స్వరూపంతో వ్యవహరించగలవని ఆశించబడుతోంది.

వ్యవసాయికంగా యిదివరకే ఎంతో అభివృద్ధి చెంది ఒక చిన్న పట్టణంగా రూపొందిన గన్నవరంలో ప్రధానపాత్ర రంగంలో యీ పారిశ్రామికవాడ స్థాపించబడటం ఎంతో ఆదర్శవంతమైనది. చిన్నాత్మకమైనదని భావించబడుతోంది. ప్రస్తుతం దేశంలో అమలులోవున్న ప్రభుత్వం స్థాపించిన పారిశ్రామికవాడలు, ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రవేటు పరిశ్రమదారులు స్థాపించుకున్న పారిశ్రామికవాడలు, సహకారరంగంలో స్థాపించబడిన పారిశ్రామికవాడలు, యీ మూడు రకాల పారిశ్రామికవాడలకు అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వమే ఖర్చు భరిస్తుంది. కాని ఇటీవల అభివృద్ధిగా ప్రభుత్వ ప్రమేయం ఏమీలేకుండా కేంద్ర మంత్రి ప్రయోజనం వ్యక్తులు ముందుకు వచ్చి పరిశ్రామికవాడ స్థాపించటం చాలా సహజ కార్యంగా భావింపబడుతోంది.

ఈ పారిశ్రామికవాడ స్థాపనకు కారకులు, ప్రాంతీయాభివృద్ధి మండలి నిర్వాహకులు శ్రీయుతులు యిక్కపాల నాగభూషణం డా. రాయుడు గారలు యీ సహకారానికి పారిశ్రామిక కార్యక్రమం తలపెట్టినందుకు పలువురు వారిని అభినందించారు.

ఈ పారిశ్రామికవాడ పథకానికి 12 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా. స్థలానికి 7 లక్షలవుతుంది. ఆ స్థలాన్ని అభివృద్ధిపరిచి పారిశ్రామికవాడకు అవసరమైన సౌకర్యాలు కలిగించటానికి యింకరానికి 21 వేల రూపాయలు అవుతుందని అంచనా. ఇక్కడ ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల కార్పొరేషన్, హైదరాబాద్ సహకారంతో 15 లక్షల పెట్టుబడితో పై కర్మాగారం ఉపయోగించే తేలిక పరికరాలు చేయబడతాయి. ప్రస్తుతం విజయవాడలో పరిశ్రమలు నెలకొల్పిన వారుకూడా కొందరు యిక్కడికి ఆకర్షింపబడుతున్నారు.

ఈ శంకుస్థాపనోత్సవ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రసంగిస్తూ, అన్ని రంగాలలోను పారిశ్రామికవాడలు స్థాపించబడటం యీనాడు ఎంతైనా అవసరంఅన్నారు.

రాష్ట్ర హోంశాఖామంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ పంజాబు రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందటానికి అక్కడ వ్యవసాయరంగంలో గడించిన డబ్బును పరిశ్రమలో పెట్టబడి పెట్టి అభివృద్ధి చేశారని, ఆంధ్రదేశంలో అలాంటి వ్యవసాయంద్వారా గడించిన ధనాన్ని యింకా ఎక్కువ ఖరీదు పెట్టి పల్లీ పొలాన్నే కొంటున్నారని, అందువల్ల యిక్కడ పరిశ్రమలు అభివృద్ధి చెందక పోగా, పొలాల ఖరీదు విపరీతంగా పెరిగిపోయిం దన్నారు.

డా. రాయుడు స్వాగతం పలికారు. గన్నవరం పంచాయితీ సమితి, పెదఅవుటపల్లి, చిన అవుటపల్లి పంచాయితీల తరపున ముగ్గురు మంత్రులకు స్వాగతపత్రాలు సమర్పించబడ్డాయి. శ్రీ ముక్కామల నాగభూషణం, ప్రాంతీయ అభివృద్ధి మండలి కార్యక్రమాన్ని పరిచయం చేస్తూ, కాకతీయుల కాలం ఎంతో గణనకెక్కి భువనకేంద్రమైన బుద్ధవరం, జానపదం అని పేరుబడ్డ గన్నవరం ప్రాంతంలో 20 సంవత్సరాల క్రితం ఒక్క పాటశాల కూడా లేకపోయిందని, సరళ గత దశాబ్దకాలంనుండి చాలా అభివృద్ధిలోకి వచ్చిందని వివరం చేశారు.

జిల్లాకలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి యీ పారిశ్రామికవాడకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.

లఘుపరిశ్రమలశాఖ డైరెక్టరు శ్రీ డి. ఎస్. మూర్తి ప్రసంగిస్తూ, తమకు దేశంలోని అనేక పారిశ్రామిక వాడలతో పరిచయం వుందని, కాని యీటువంటి ఆదర్శమైన చిన్నాత్మకమైన పారిశ్రామికవాడ తాము చూడలేదని, వినను కూడా లేదని స్పష్టం చేశారు. దేశానికంతా ఆదర్శప్రాయంగా యీ పారిశ్రామికవాడ అభివృద్ధి చెందగలదని ఆశించారు. బి. డి. ఒ. శ్రీ కె. జి. అప్పారావు వందన సమర్పణ చేశారు.

మైసూరులో భూ సంస్కరణల ఆర్డినెన్సు జారీ

బెంగుళూరు, జనవరి 6: మైసూరు ప్రభుత్వం సర్వత్ర అమలు జరగవలసిన భూ సంస్కరణల ఆర్డినెన్సు ఒకటి 1970 సంవత్సరం జనవరి 1 నుండి అమలు జరిపేటట్లు ప్రకటించారు.

జనవరి 15 నుండి అమలులోకి రానున్న ఈ ఆర్డినెన్సు, కౌలుదారులకు వివిధ రకాల వివారించే (లబ్ధిదారుల) పట్ల దాఖలైన కేసుల పై మరియు ఖరీదు అదిరిపోయిన మొదలు కోర్టులకెక్కినవి.

ఇప్పటికే కేసులు వేల సంఖ్యలో పెండింగు పట్ల వాటిని త్వరగా పరిష్కరించడం (లబ్ధిదారులకు) కష్టంగా వుంటున్నది. ఇప్పుడు కేసులు, ఆయా ప్రాంతాల సమీపపు కోర్టులకు బదలాయించబడతాయి.

కర్నూలులో 11 మంది ఉగ్రవాదుల అరెస్టు

హైదరాబాదు, జనవరి 6: కర్నూలులో బస్ లాంచింగ్ కమ్యూనిస్టు ఉగ్రవాదులని చెప్పబడే 11 మందిని నక్సలైట్ అరెస్టు చేసినట్లు నిన్నటిదాకా అధికార సమాచారం అందింది.

గుళ్లతోవున్న ఒక రివాల్వరు, లుపాకి మందును, కొన్ని బల్లాలు, కొన్ని కర్రలు, ఒక కట్టు కరపత్రాలు ఆ లాంచింగ్ పరిసరాలు స్వాధీనం చేసికొన్నారు.

పి. ఎస్. పి, ఎస్. ఎస్. పి., బి. కె. డి. లతో ఎన్నికల పొత్తుపై కాంగ్రెస్ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 6:

ప్రజాసోషలిస్టు, సంయుక్త సోషలిస్టు, భారతీయ క్రాంతిదళ పార్టీలతో ఎన్నికలపొత్తు కుదుర్చుకునే అవకాశాలను గురించి ఈ పార్టీల నాయకులతో తాము సంప్రదింపులు జరిపి వట్లు కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నిన్న ప్రకటించారు.

ఈ చర్చల పరిణామాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయని కూడా ఆయన చెప్పారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ దాంగే అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి. రామమూర్తి ప్రభృతులతో కూడ తాము చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు.

'బీహార్ శాసనసభలోని 318 మంది శాసన సభ్యులలోను కనీసం 197 మంది శ్రీ హరిహరసింగ్ నాయకత్వానికి మద్దతు యివ్వగలమని హామీ యిచ్చారని అందుకు బీహార్ మంత్రి ప్రజాపతి మిశ్రా ఆర్థిక మంత్రి డాక్టర్ సింగ్ అన్నారు.

ఇతర పార్టీలతో కూడా తాము సంప్రదింపులు జరుపుతున్నామని ఎస్. ఎస్. పి. పి. ఎస్. పి. పక్షాలు కొందరి మద్దతును, సానుభూతిని ఆశిస్తున్నామనీ ఆయన చెప్పారు.

శ్రీ సింగ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతున్నప్పుడు బీహార్ పి. సి. సి. కార్యదర్శి శ్రీ అంబికాశరణ్‌సింగ్ కూడా ఉన్నారు.

కొత్త కాంగ్రెస్ కార్యవర్గం

న్యూఢిల్లీ, జనవరి 6: కొత్త కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం యీ నెల 18 వ తేదీన ఇక్కడ జరుగుతుంది. బొంబాయి మహాసభ ఆమోదించిన తీర్మానాల అమలుకు తీసికోవలసిన చర్యలను గురించి, పార్టీని పటిష్టం చేయడాన్ని గురించి చర్చ జరుగుతుంది.



ఆమెది ఎంతో చక్కటి ప్రాయం. ఏదో ఒక్కటి నేర్వగోరే ప్రాయం. ఫోర్‌హాన్స్‌తో సక్రమమైన దంత సంరక్షణ నేర్చుకునే ప్రాయం.

ఈ వయస్సులో, ఆమె, కుతూహలంతో, ఉత్సాహంతో, చైతన్యంతో ఉబికలుపేస్తూ ఉంటుంది. ఈ సమయంలో, మీరు నేర్పినది యేదీ, ఏనాటికీ, మరచిపోదు. కాబట్టే, ఉపయోగకరమైన విషయాలన్నీ ఆమెకు ఇప్పుడే నేర్పండి—ఫోర్‌హాన్స్‌తో సక్రమమైన దంత సంరక్షణచేసుకొనుట వంటివి.

ఫోర్‌హాన్స్ దంత చైద్యునిచే సృష్టించబడింది. దీనిలోపనుచిగుళ్ల రక్షణకై ప్రత్యేకమైన యాస్ట్రింజెంట్స్ ఉన్నాయి. అందుచే, పనుచిగుళ్ల బాధలను, దంత క్షయాన్నీ, అది దూరం చేస్తుంది. అది మీకెంత అనువైనదో, మీ బిడ్డకుకూడా అంతే అనువైనది. ప్రొద్దున పూట, రాత్రిపూట నియమానుసారం, ఫోర్‌హాన్స్‌తో పళ్లు తోముకొనుట మీ బిడ్డకు నేర్పండి.

ఫోర్‌హాన్స్ దంత సంరక్షణ ఎంత లేత ప్రాయములో నేర్పితే అంత ఉత్తమం.



ఉచితం! "దంతములు, యిగుళ్లను గురించి శ్రమతీసికోవలసిన శ్రద్ధ" అనే విషయాత్మకమైన చిన్న రంగుల పుస్తకం.
దంతములు, యిగుళ్లను గురించి శ్రమతీసికోవలసిన శ్రద్ధ!
+ పిన్ కోడ్‌తో అడిగితే ఈ చిన్న పుస్తకం కావాలంటే, తపాలా ఖర్చుల నిమిత్తం, 15 పైసల స్టాంపులు పంపండి. ఈ కూపనుతో పాటు, మాడర్న్ డెంటల్ అడ్వైజర్ బ్యూరో, పోస్టు బాక్స్ నం. 10031, బొంబాయి-15 కు పంపండి.
పేరు _____ వయస్సు _____
చిరునామా _____
+ మీకు ఏ రకమైన సమస్యలున్నా, అవి క్రింద నిర్దేశించిన ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతీ, కన్నడ, పంజాబీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడం.
Z 3
మీ బిడ్డకు తగ్గనట్టిన వస్త్రకాలో ఇవికూడా ఒక్క రావచ్చు
ఫోర్‌హాన్స్
ఒక దంతవైద్యునిచే నిర్మింపబడిన టూత్‌పేస్టు
67F-203 TL

వెనుకబడిన తరగతులకు ప్రత్యేక నియోజక వర్గాలు

రాజ్యసభ ఉపాధ్యక్షుడు బి. ఖోబ్రాగడే సూచన: రిపబ్లికన్ పార్టీచే దేశవ్యాప్త ఆందోళన

వెనుకబడిన కులాలు, తెగలవారికి విడిగా నియోజకవర్గాలు వుండాలని, రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ బి డి ఖోబ్రాగడే కోరారు

అకోలా, జనవరి 6

మొన్న రాత్రి యిక్కడ విశేషంగా ప్రజలు పోగైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ వారికి "విజయైవ" ప్రాతిపదికగా లభించడానికి స్థానాల రిజర్వేషన్ వాలదని ఆయన పేర్కొన్నారు.

విడిగా నియోజక వర్గాలు వుండాలన్న కోరికను ఆమోదింపజేసేందుకు తమ రిపబ్లికన్ పార్టీ దేశ వ్యాప్తంగా ఆందోళన ప్రారంభించగలని ఆయన తెలిపారు.

ప్రదర్శనలు జరుగుతాయని, పార్లమెంటును, రాష్ట్రాల శాసన సభలకు వు రేగింపులు జరుగుతాయి ఆయన వివరించారు.

కుటుంబ భూ కమతాల పరిమితిని 25 ఎకరాలకు తగ్గించి, మిగులు భూమిని భూమిలేనివారికి పంచిపెట్టాలని సూచించారు.

హరిహరసింగ్‌కు కొందరు సభ్యుల మద్దతు ఉపసంహరణ

గవర్నరు వెళ్లడి

పాట్నా, జనవరి 6 : బీహార్ శాసనసభ కాంగ్రెసేతర పార్టీనాయకుడుసరన్ హరిహరసింగ్‌కు లుచ్చిన మద్దతును ఉపసంహరించుకుంటున్న సభ్యుల జాబితా ఒకటి తమకు అందినట్టు సర్దార్ సింగ్‌కుగవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో నిన్న తెలియజేశారు.

క్రిందటి నెలలో తమకు శ్రీ సింగ్ వ్రాసిన లేఖకు గవర్నరు సమాధానం ఇస్తూ, కాంగ్రెస్ శాసనసభ పార్టీ కార్యదర్శి శ్రీ రాజాపుస్‌లాల్ మిశ్రా డిశంబర్ 28 న తమను కలిసికొని శ్రీ సింగ్‌కు లుచిన మద్దతును ఉపసంహరించుకుంటున్న సభ్యుల జాబితా అందజేశారని తెలిపారు. ఈ జాబితాను శ్రీ మిశ్రా నుంచి పొందవలసినదిగా శ్రీ సింగ్‌కు గవర్నర్ సలహా ఇచ్చారు.

శ్రీ సింగ్ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, శ్రీ మిశ్రా యిచ్చిన జాబితా యిప్పుడు ప్రజల ఆస్తి అని అనీ, ఆ జాబితా కాపీని గవర్నరు అధికారపూర్వకంగా అందచేయాలన్న విషయాన్ని కూడా పాటించకపోవడం ఆశ్చర్యకరమనీ అన్నారు.

బెంగుళూరు, జనవరి 6 : ప్రముఖ విద్యావేత్త ఆచార్య ఎం. యనునాచార్య (72) స్వల్ప అస్వస్థతతో నిన్న మైసూరులో మరణించారు. శ్రీ యనునాచార్య మైసూరు విశ్వవిద్యాలయంలో పజవిరమణ చేసిన అనంతరం గాంధీజీ రచనల కన్నడ అనువాదానికి సంపాదకత్వం వహించారు.

దక్షిణాది రాష్ట్రాలలో భూ సంస్కరణల అమలు

బెంగుళూరులో నేడు జరిగే దక్షిణ మండల సమావేశంలో పరిశీలన

బెంగుళూరు, జనవరి 5 : నేడు ఇక్కడ జరిగే దక్షిణమండల సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలలో భూసంస్కరణల అమలులో సాధించిన అభివృద్ధిని గురించి సమీక్ష చేయగలరని తెలుస్తోంది.

ఈ సమావేశానికి దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ అధ్యక్షత వహిస్తారు. పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నరు, ఆంధ్ర, కేరళ, మద్రాసు, పాండిచ్చేరీల ముఖ్యమంత్రులు, ఆంధ్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్రాల మంత్రులు కొందరు పాల్గొంటారు.

కౌలును నాలుగోవంతుకు తగ్గించడానికి వీలుగా కౌలుదారీ శాసనాన్ని సవరించే విషయం కూడా పరిశీలనకు రావచ్చు. దక్షిణాదిరాష్ట్రాలలో చాలాచోట్ల పాక్కుల రికార్డులు లేనందున యీ విషయం కూడా ప్రస్తావనకువచ్చి ముందుకు తీసుకోవలసిన చర్యలను వివరించవచ్చు.

దక్షిణమండల అధికార్ల స్థాయిసమావేశం నిన్నఇక్కడ జరిగింది.

కేంద్ర నీటిపారుదల మంత్రి రావడంలేదు కనుక, అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాలు లేవు ప్రస్తావనకు రాకపోవచ్చు. ఈసమస్యపై 15 రోజులలో ఢిల్లీలో ప్రత్యేక సమావేశం జరగవచ్చు.

కొన్నితరహాల కార్మికులకు కనీస కూలీలను నిర్ణయించడానికి అంతర్రాష్ట్ర బోర్డులను ఏర్పాటు చేసే విషయం కూడా నేడు పరిశీలనకు రావచ్చు.

చేనేత, బీడీ, చుట్టల పరిశ్రమలలోని వారికి కనీస కూలీలు

న్యూఢిల్లీ, జనవరి 6 : దక్షిణ మండలంలోని చేనేత, జనపనార, బీడీ, చుట్టల పరిశ్రమలలోని పనివారికి కనీస కూలీలను నిర్ణయించడం మొదలైన ప్రతిపాదనలను గురించి నేడు బెంగుళూరులో జరిగే దక్షిణ మండల సమావేశంలో చర్చిస్తారు.

మీరే చూశారుగా! ఎంతెంత లాభాలు వచ్చాయో, మీ పైరులకు గ్రోమోర్ 28-28-0 వాడితే!

ఇదిగో చూడండి! సరిక్రొత్త లాభసాటి ఎరువు!!

గ్రోమోర్ 22-22-11 !!!

వరి, చెఱకు, జొన్న, ఇతర చిరుధాన్యాలకు బలువు. పొలపు చేకూర్చే ముఖ్యమైన పోషక పదార్థాలన్నీ సరైన తగుపాళ్లలోవున్న చేవ గల చక్కని ఎరువు.



గ్రోమోర్ 22-22-11:
• చేవ కలిగించే ముఖ్యమైన పోషక పదార్థాలన్నిటిని మొక్కలు తేలికగ పీల్చుకొనే రూపంలో (నత్రజని అమోనియా రూపంలోనూ, భాస్వరము, పొటాష్ పూర్తిగా నీటిలో కరిగే రూపంలోనూ) పుష్కలంగా పైరుకు అంద చేస్తుంది. పోషక పదార్థాలు ఎక్కువ పాళ్లలో వుండటం వల్ల, ఇటువంటి మిగతా ఎరువులకన్న ఇది ఎంతో ఆదా.
• నత్రజని, భాస్వరామ్లము ఎక్కువ పాళ్లలో కలిగి వుండటమే కాక పొటాష్ కూడ కలిగి వుంది. దానివల్ల మీ పంటల దిగుబడికి మరింత తోడ్పడుతుంది. దీనికి తోడు, ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలు వాడితే వేరే చెప్పాలా?
• పీడలు, రోగుల్లకు పైరులోనుగావటం తగ్గిస్తుంది. అందువల్ల బలమైన, బరువైన గింజ రాబడి అవుతుంది. గ్రోమోర్ 22-22-11 మీద మీకు వచ్చేలే పామ్మకు ఎన్నో రెట్లు లాభం కలుగుతుంది.
• చేట్ల కాగా బలంగా పెరగటానికి తోడ్పడి అందుబాటులో వున్న నీటిని సులువుగాను, పూర్తిగాను వినియోగింప చేస్తుంది.
• ధాన్యానికి నిలవ వుండే శక్తి, మంచైన రుచి లభింప చేస్తుంది.
• కొనండి! కొనండి! మీకు కావలసినంత గ్రోమోర్ 22-22-11 మీ దగ్గరలోనున్న ప్యారీ ఎరువుల డిస్ట్రిబ్యూటర్లవద్ద వెంటనే కొనండి.
• చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం, చేకూర్చటంలో పెట్టింది పేరు—గ్రోమోర్.

coromandel grumor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gadhinagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad. Phone : Vijayawada 5667 & 5226.

క్రీడాంగణం :

విశ్వవిద్యాలయాల టెన్నిస్: మద్రాసుకు ఛాంపియన్‌షిప్

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 6: అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయాల టెన్నిస్ ఫైనల్స్‌లో మద్రాసుజట్టు నిన్న కలకత్తా జట్టును 3-0 స్కోరుతో వోడించింది. ఛాంపియన్ షిప్‌కు నిశ్చయించుకున్నది.

సింగిల్స్‌లో ఆనంద్ అమృతరాజు, ఏ. పి. ఖాన్‌ను 7-1, 6-0 స్కోరుతోను, విజయఅమృతరాజు, గౌరవమిశ్రాను 6-1, 6-1 స్కోరుతోను, డబుల్స్‌లో ఆనంద్ అమృతరాజు, విజయ అమృతరాజులు కలిసి గౌరవమిశ్రా, ఏ. పి. ఖాన్‌లను 6-2, 6-1 స్కోరుతోను వోడించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఎల్. బుల్లయ్యనాయుడుగారి శ్రీమతి సంయుక్త బుల్లయ్యనాయుడుగారు బహుమతులు ప్రదానం చేసి బహూకరించారు.

విశాఖలో హార్డ్ కోర్ట్ టెన్నిస్ పోటీలు

ఇక్కడ జరుగనున్న అఖిలభారతహార్డ్‌కోర్ట్ టెన్నిస్ పోటీలకు పోటీల నిర్వాహక సంఘాధ్యక్షులు, డి. ఐ. జి. శ్రీ అబ్దుల్ సలామ్‌ఖాన్ మొన్న తీశారు. నిన్న ఉదయం పోటీలకు హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి ప్రారంభోత్సవం చేశారు. డ్రాలో పురుషుల సింగిల్స్‌లో టాప్ ఆటగాడు సెమ్రోత్రికి ప్రథమస్థానం, భారత్‌ఆటగాడు ప్రేమజిత్‌లాల్‌కు ద్వితీయ స్థానం లభించాయి. స్త్రీలలో నిరుపమ వసంతకు ప్రథమ స్థానం వచ్చింది. జూనియర్స్‌లో విజయ అమృతరాజుకు, ఎస్.భానుమూర్తి (ఆంధ్ర) ద్వితీయస్థానం లభించాయి. వెటరన్స్‌లో మైసూరుకు చెందిన టి. ఆర్. కపనిధులు ప్రథమస్థానం, రైల్వేకు చెందిన ఎ. ఏ. రెడ్డికి ద్వితీయస్థానం వచ్చాయి. డ్రైదీముఖర్జి, కాన్‌మిస్ (ఆ), ఎస్. పి. మిశ్రా, గౌరవ మిశ్రా, ఆనంద్‌అమృతరాజు, శశిమోహన్ ప్రభృతులు రన్‌అప్, మిలిటరీవారు ఆటగాండ్రు కూడా ఈ పోటీలో పాల్గొంటారు.

నిన్న జరిగిన ప్రథమపోటీలో ఎ. కె. మోహన్‌నాథ్ (మైసూరు) కెరళఆటగాడు తమిళ చేతిలో 6-4, 7-5 స్కోరుతో వోడిపోయారు.

వీరభద్రరావు (విశాఖ) వి. రామమోహన్ (కెరళ)ను తోబర్‌ఆకి (కాల) మోహన్ (విశాఖ)ను వోడించారు.

వెటరన్స్‌లో ఎం. ఎస్. మూర్తి (విశాఖ) ఎస్. నరసింగరావు (విశాఖ)ను వోడించారు.

హాకీలో జపాన్‌కు రెండో పారి గెలుపు

బాంబాలు, జనవరి 6: ఇక్కడ అంతర్జాతీయ హాకీ పోటీలో జపాన్ నిన్న అర్జెంటీనాపై 2-1 గోలులతో గెలుపొందింది. మొన్న పోరాడ్‌ఇండియాపై 3-0 గోలులతో వోడించింది.

మహారాష్ట్రకు విజయం

ఇక్కడ జరిగిన ఎత్తిపు మండలం రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలో మహారాష్ట్ర జట్టు నిన్న బరోడాయిని మొదటి ఇన్నింగ్స్ స్కోరు ఆధిక్యతతో జయించింది.

మహారాష్ట్ర మొదటి ఇన్నింగ్స్‌ను ఆరు వికెట్లకు 414 పరుగులు తీసి డిక్లేర్ చేసింది. బొంబాయికి అంతకు ముందు 396 పరుగులు వచ్చాయి. మహారాష్ట్ర జట్టులో బోర్డే 138 పరుగులు, మంజ్రేకర్ 51 పరుగులు, సాల్దాన 45 పరుగులు, బిజీ 51 పరుగులు తీశారు.

భారతీయ బాలురకు 269 పరుగులు

న్యూఢిల్లీ, జనవరి 6: భారతీయ, సింహళ బాలుర జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న మూడవ టెస్టులో రెండవ రోజులగా నిన్న ఆట ముగిసే సమయానికి భారత జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 269 పరుగులు సాధించింది. అంతకు ముందు సింహళం 8 వికెట్లకు 331 పరుగులు తీసి డిక్లేర్ చేసింది.

కిడాస్థలంపై కాల్పులు 8 మంది దుర్మరణం

రంగూన్, జనవరి 6: ఇక్కడకు 500 మైళ్ళ దూరంలో వున్న లాషియోలో తిరుగుబాటుదారులు ఒక క్రీడా స్థలంపై బాంబు విసిరి కాల్పులు జరపడంతో 8 మంది మరణించారు. బర్మీస్ క్రీడాకారిణి అయ్ అయ్ థిన్, సైనికాధికారి లెఫ్టినెంట్ కర్నల్ ఆంగ్‌కూలు కూడా మరణించిన వారిలో వున్నారు.

రాష్ట్రాలకు స్వయం నిర్ణయాధికారం

మార్క్సిస్ట్ పార్టీ విజ్ఞప్తి: కేంద్రంచే అమలుకోసం మరో 7 ప్రతిపాదనలు

కలకత్తా, జనవరి 6:

ప్రధాన మంత్రి చేస్తున్న ప్రకటనలు బూటకంకాదని నిరూపించుకోవాలంటే ఇందిరాగాంధి ప్రభుత్వం ఎనిమిది "కనీస ప్రతిపాదనలను" అమలు చేయాలని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరో విజ్ఞప్తి చేసింది

నాలుగు రోజులపాటు జరిగిన పోలిట్ బ్యూరో సమావేశంలో ఈ మేరకు ఆమోదించిన తీర్మానాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నిన్న పత్రికలకు విడుదల చేశారు.

ఈ క్రింది ఎనిమిది కనీస కార్యక్రమాలను అమలు జరపాలని పోలిట్ బ్యూరో కోరింది. విదేశీ బ్యాంకులను, వాణిజ్యాన్ని జాతీయం చేయడం, రాజభరణాలను, ప్రత్యేక హక్కులను రద్దు చేయడం, రక్షణ వ్యయాన్ని విశేషంగా తగ్గించడం, నాల్గవ ప్రణాళికను పూర్తిగా సవరించడం, సమగ్ర భూసంస్కరణలను ప్రవేశపెట్టడం, పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితిని విధించడం, రాష్ట్రాలకు ఆర్థిక, శాసనాధికారాలతో పూర్తి స్వయం నిర్ణయాధికారాన్ని మంజూరు చేయడం గుత్తస్వామ్యవర్గాల లాభాలను తగ్గించడం.

ప్రస్తుత ప్రభుత్వం పట్ల, శ్రీమతి గాంధి నాయకత్వాన గల పార్టీ పట్ల మార్క్సిస్టు పార్టీకి ఎలాంటి భ్రమలు లేవని, సిండికేట్, సిండికేట్ వ్యతిరేక వర్గం అనేది మనుగడలో రెండువర్గాల ప్రజారాజనాలకు ప్రాతినిధ్యం వహించవని, ఒక్క బూర్జువా భూస్వామిక విధానంలో ఇవి రెండు విభిన్న భావాలని తీర్మానంలో వివరించారు.

బెంగాల్ పరిస్థితి

బెంగాల్ ఐక్య సంఘటన మంత్రివర్గాన్ని పడగొట్టే ప్రయత్నాలను విరమించుకొని, సంఘటనను, మంత్రివర్గాన్ని పటిష్ఠంచేసే నైతికతని బంగ్లా కాంగ్రెస్, మితవాద కమ్యూనిస్టు పార్టీల నాయకులు అవలంబించేటట్లు వారిపై ఒత్తిడి తేవాలని పోలిట్‌బ్యూరో ఐక్య సంఘటనలోని ఇతర భాగస్వామి పక్షాలకు విజ్ఞప్తి చేసింది.

పీడితకార్మికులు, కర్షకులు, స్వప్రయోజనపరుల ఆటలను కట్టిస్తూ వుంటే బెదరిపోయిన బంగ్లా కాంగ్రెస్, మితవాద కమ్యూనిస్టు పార్టీ అండచూసుకొని, ఐక్యసంఘటన మంత్రివర్గం అనాగరికమైనదని, రాక్షసమైనదని, బెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా విచ్ఛిన్నమైపోయినదని మార్క్సిస్టు పార్టీ జేబుల దొంగలు బందిపోటు దొంగల పార్టీ అని కేరళ పెడుతున్నట్లు పోలిట్ బ్యూరో ఆరోపించింది.

కేరళలో మాదిరిగా మార్క్సిస్టులను మినహాయించి మినిఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనువుగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి బంగ్లా కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని తీర్మానంలో వివరించారు.

కాకినాడలో ఆఫీసర్స్ క్లబ్

అధ్యక్షునిగా జిల్లా కలెక్టర్

కాకినాడ, జనవరి 6: కాకినాడలో ఆఫీసర్స్ క్లబ్‌లేనిలోటు ఇన్నాళ్లకు తీరింది. బెస్టైల్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆఫీసర్స్ క్లబ్‌కు జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. మూలకొండయ్య మొన్న ఒకటవ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

క్లబ్‌కు శ్రీమూలకొండయ్య అధ్యక్షునిగా శ్రీ ఆర్. డి. భూపాల్ (ఎస్. పి.) ఉపాధ్యక్షునిగాను, శ్రీ ఎ. వి. ఆర్. జి. కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగాను, శ్రీ ఎస్. ఎ. హాన్ సంయుక్త కార్యదర్శిగాను ఎన్నికయ్యారు. మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. (స్వ. వి.)

మధ్యంతర ఎన్నికలకు జనసంఘం సమాయత్తం

లక్నో, జనవరి 6: దేశంలో మధ్యంతర ఎన్నికలకు జనసంఘం సమాయత్తం అవుతోంది.

జన సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్.ఎస్. భండారీ, శనివారం నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెల్పుతూ, ఇందిరాగాంధి ప్రభుత్వం ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ, ముస్లింలీగ్ మద్దతుతో పనిచేస్తున్నందున అది త్వరలోనే పడిపోతుందన్నారు.

జనసంఘం తన విధానాలను ప్రజలకు వివరించేందుకు అన్ని చోట్ల బహిరంగసభలు ఏర్పాటు చేయగలదని కూడా శ్రీ భండారీ చెప్పారు.

అమెరికా ఉపాధ్యక్షుడు ఖర్చుండు రాక విద్యార్థుల వ్యతిరేక ప్రదర్శనలు

ఖర్చుండు, జనవరి 6: అమెరికా ఉపాధ్యక్షుడు స్పైరోఅగ్న నిన్న ఇక్కడకు పబ్బస్ యూనివర్సిటీలో సభా విద్యార్థుల అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

[illegible] విద్యార్థులు ఉపాధ్యక్షుడు నిన్న ఇక్కడకు వచ్చినప్పుడు ఆయన్ను నిరసించారు.

అమెరికా ఉపాధ్యక్షుడు నేపాల్ రాజ మహేంద్రతో స్నేహపూర్వక సంబంధాలు జరుపడానికి రాజధానికి వెళ్లినప్పుడు అక్కడ కూడా విద్యార్థులు ప్రదర్శనలు జరుపగా పోలీసులు వారిని తరిమి వేశారు.

ప్రదర్శనలను పోలీసులు తీసుకోవడానికి ప్రయత్నించారు. పి. ఐ. టి. సంస్థకు చెందిన పోలీ గ్రౌండ్‌లో ప్రదర్శనలు తీవ్రంగా జరిగాయి.

అమెరికా ఉపాధ్యక్షుడు బ్యాంగ్‌కాక్ నుంచి నిన్న ఖట్మండుకు వచ్చారు. అమెరికా అధ్యక్షుడు నిక్సన్ పంపిన లేఖను శ్రీ అగ్న నేపాల్ రాజుకు అందజేశారు.







మెత్తని పరుపు మీద తియని రాత్రి గడిపి, ప్రొద్దుపొడ్డే హుషారుగ బోయింగ్ ఎక్కి, ప్రొద్దు గ్రుంకక ముందే లండన్ చేరుకోవాలని ఉద్దేశిస్తున్నారా?

లేదుపో. ఒక బోయింగ్‌లో హాయిగా నిద్రపోయి, మరుసటి రోజు పగలు లండన్ నగరంలో పని చూచుకొందామని అనుకొంటున్నారా? మేము దేనికైనా "సై" అంటాము. రండి, మా ఆతిథ్యము స్వీకరించండి!

ఎయిర్-ఇండియా
సహకారులు: బి.ఓ.ఎ.సి. మరియు క్వాంటాస్
మీ ట్రావెల్ డాకుమెంట్లు విషయంలో ఏదైనా సమాచారమునకు లేదా సహాయమునకు మీ ట్రావెల్ ఏజెంటును లేదా ఇండియన్ ఏర్‌లైన్సును సంప్రదించండి.

సంతోష సౌభాగ్యాల సంక్రాంతి పండుగే పండుగ బిన్నీ బట్టలు ధరించడానికి

పండుగ అంటే ఎన్నెన్నో ఖర్చులు కాని బట్టల మీది ఖర్చే ఖర్చు. అదీ బిన్నీ బట్టలమీది ఖర్చు. మీరు వెచ్చించిన ప్రతి పైసాకు లాభదాయకమైన విలువవుంటుంది. మంచి మంచి రకాలు, బాగా మన్నే తాయి, కనదిగవు, పట్టులా మెత్తగావుంటాయి, రకరకాల ఇంప్రెస్ భాయలలో క్రొత్తక్రొత్త నమూనాలలో విస్తృత శ్రేణిలలో లభిస్తాయి బిన్నీ బట్టలు.

వీటిలో మీకు నచ్చినవి తీసుకోండి

రకరకాలు: సూలుబట్టలు. డ్రిల్లులు, టస్సూరు, పాప్లిన్, 'టెరీన్'/నీలు, 'టెరీన్'/ఉన్ని. మడతలుపోని ఆంటీక్రీజ్. బక్లిన్, కాట్స్‌వాలు, శిల్కులు.
రకరకాల డిజైనులు: చెక్కులు, చారలు, అడ్డకాలు.
రకరకాల రంగులుభాయలు: తెలుపు, పాస్టెల్ లేత భాయలు.
వివిధ రకాలు: షర్టింగులు, బుష్ షర్టింగులు, సూటింగులు, సూలు/అసలు శిల్కు చీరలు, చేనేత చీరలు, ఇతర బట్టలు, బల్లగుడ్డలు, గుమ్మాలకు తెరలు మొదలైన ఫర్నిషింగు బట్టలు, ధోవతులు, లుంగీలు, తువ్వాళ్లు వగైరా ఎన్నెన్నో రకాలు.



బిన్నీ
బట్టలకు
పెట్టినది పేరు
BY-5594